దుర్గామాత ఆలయ నిర్మాణానికి విరాళాలు

బచ్చన్నపేట, డిసెంబర్ 23 : మండలంలోని బండనాగారంలో నిర్మిస్తున్న దుర్గా మాత ఆలయానికి దాతల నుంచి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికులు చల్లా మేఘనాథ్‌రెడ్డి దుర్గమ్మ గుడికి గ్రానైట్ కోసం రూ.1.50 లక్షలు అందించారని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శివరాత్రి రాజనర్సు తెలిపారు. లక్ష్మాపూర్‌కు చెందిన నూకల మహేందర్‌రెడ్డి, గోపరాజ్‌పల్లికి చెందిన కనుకారెడ్డి పార్కింగ్ టైల్స్ అందిస్తామని హామీ ఇచ్చారు. దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లారెడ్డి, చంద్రారెడ్డి, సాయిలు, స్వామి, సత్తయ్య, కనకయ్య, రాజు, గణేశ్ పాల్గొన్నారు.

వంటగ్యాస్ లీకేజీతో ఇల్లు దగ్ధం

దేవరుప్పుల డిసెంబర్ 23: మండంలోని ధరావత్ తండా జీపీ శివారు చింత బావి తండాలో కున్సోత్ మధుకర్ ఇంట్లో ప్రమాదవశాత్తు వంటగ్యాస్ లీకేజీతో ఇల్లు దగ్ధమైంది. దీంతో రూ.10 లక్షల ఆస్తి నష్టం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం తెల్లవారుజామున 2గంటల సమయంలో ఇంట్లోని వంటగ్యాస్ లీకై మంటలు అంటుకుని దగ్ధమైంది. దీంతో ఇంట్లో దాచిన రూ.లక్ష నగదు, బియ్యంతో పాటు సామగ్రి దగ్ధమైందని బాధితుడు విలపిస్తూ తెలిపాడు. సమచారం తెలుసుకున్న ఎమ్మార్వో రాజు, పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి విచారణ జరిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింటు అయిన సలుంఖె దట్టత్రి, తండ్రి: ధ్యుండేవ, వయస్సు: 31 సం.లు, వృత్తి: వ్యాపారం, నివాసం: S.R.R. తోట, వరంగల్ గారు డీకొండ రమేష్, తండ్రి: జనార్దన్, వయస్సు: 28 సం.లు, వృత్తి: వ్యాపారం, నివాసం: శాంతినగర్, కరీమాబాద్, వరంగల్ గారితో ఈ క్రింద పేర్కొనబడిన షెడ్యూల్ దాఖలా ఆస్తి కొనుగోలు నిమిత్తము విక్రయ ఒప్పంద పత్రము చేసుకొని కొంత మొత్తం భయగా ఇచ్చియున్నారు. కావున క్రింద పేర్కొనబడిన ఆస్తిపై ఎవరైనా ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల నేటి నుండి ఏడు (7) రోజులో నాకు గాని, నా క్లయింటుకు గాని లిఖితపూర్వకంగా ఆధారాలతో సంప్రదించగలరు. గడువులోపు ఎటువంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు రానిచో నా క్లయింటు మిగిలిన డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. గడువు తదుపరి వచ్చు అభ్యంతరాలు ఆక్షేపణలు చెల్లనేరవు మరియు అంగీకరించబడదు. డీకొండ రమేష్ గారు షెడ్యూలులో చూపబడిన ఆస్తికి సంబంధించిన ఖాళీ స్థలం (1) విక్రయ దస్తావేజు డాక్యుమెంటు నెం. 377/2018 యస్.ఆర్.ఓ. వరంగల్ (ఫోర్టు) మరియు (2) విక్రయ దస్తావేజు డాక్యుమెంటు నెం. 341/2020 యస్.ఆర్.ఓ. వరంగల్ (ఫోర్టు) ద్వారా ఖరీదు చేసి GWMC పర్మిషన్ పొంది ఇల్లు కట్టినారు.

షెడ్యూలు ఆస్తి: S.R.R. తోట, ఫోర్టు వరంగల్ గ్రామం, ఖిలా వరంగల్ మండలం, వరంగల్ జిల్లాలో ఇంటి నెం. 16-1-164/3/2/A/1, సర్వే నెం. 1736/3, మొత్తం విస్తీర్ణం: 150.00 చ.గ.లు గల దానికి హద్దులు: తూర్పు: 30 ఫీట్ రోడ్, పడమర: ఓంప్రకాష్ గారి ఖాళీ స్థలం, ఉత్తరం: బొమోజు సతీష్ గారి ఇల్లు ఇంటి నెం. 16-1-164/3/2, దక్షిణం: క్రిష్ణ మూర్తి గారి ఖాళీ స్థలం.

గమనిక: ఈ ప్రకటన నా క్లయింటు కోరికమేరకు ఇవ్వనైనది.
తేది: 23-12-2023,
ఇట్లు: **మార్గం అమరేందర్,** అడ్వకేట్-నోటరీ, దేశాయిపేట్ రోడ్, యల్.బి. నగర్, వరంగల్. ఫోన్: 0870-2565304. సెల్: 9493319374.

హైనా సంచారంతో రైతుల ఆందోళన

తరిగొప్పుల, డిసెంబర్ 23 : హైనా సంచారంతో మండలంలోని అక్కరాజుపల్లిలో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. శనివారం గ్రామానికి చెందిన జొన్నగాని జయరాములు, కుమ్మరి ఎల్లయ్య, పురుమని భూమయ్య వ్యవసాయ బావుల వద్ద కట్టేసిన లేగ దూడలపై హైనా దాడి చేయడంతో అవి మృత్యువాతపడ్డాయి. దీంతో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లాలంటే రైతులు జంకుతున్నారు. మరికొందరు పశువుల కొట్టాల వద్ద తమ పశువులను కాపాడుకునేందుకు రాత్రి వేళల్లో కాపలాగా ఉంటున్నారు. అటవీశాఖ అధికారులు స్పందించి హైనాను బంధించాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

జనగామలో క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా, కలెక్టర్ శివలింగయ్య

పాలకుర్తిలో క్రిస్మస్ కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

యేసు క్రీస్తు బోధనలు ఆదర్శనీయం

- **జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**
- **కలెక్టర్ శివలింగయ్యతో కలిసి క్రిస్మస్ కానుకల పంపిణీ**

జనగామ చౌరస్తా, డిసెంబర్ 23 : ప్రపంచ శాంతిమూర్తి యేసుక్రీస్తు బోధనలు ఆదర్శనీయమని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని వడ్లకొండ రోడ్డుమార్గంలోని ఎస్సార్ గార్డెన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ గిఫ్ట్ ప్యాక్‌లను జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్యతో కలిసి క్రైస్తవులకు ఆయన పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ క్రైస్తవంలో ప్రేమ, శాంతి ఉంటుందని తెలిపారు. పండుగ ఏదైనా కలిగిన వారే కాకుండా నిరు పేదలు సైతం జరుపుకోవాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన పాలనలో నిరూపించారని తెలిపారు. అన్నిమతాలకు ప్రాధాన్యమిచ్చి కానుకలు అందించారని గుర్తు చేశారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ సంప్రదాయాన్ని కొనసాగించడం హర్షణీయమన్నారు. కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ క్రైస్తవులు కోరిన విధంగా పట్టణంలో సమాధులు, కమ్యూనిటీ హాళ్ల కోసం స్థలం కేటాయించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం క్రైస్తవులకు క్రిస్మస్ దుస్తులను పంపిణీ చేశారు. విందులో భాగంగా ఎమ్మెల్యే పల్లా స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, ఎంపీపీ మేకల కళింగరాజు, జడ్పీటీసీలు నిమ్మతి దీపిక, శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, సొసైటీ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు బండ పద్మాయాదగిరిరెడ్డి, పగిడిపాటి సుధా సుగుణాకర్‌రాజు, బొట్ల శ్రీనివాస్, పాండు, సమద్, సర్పంచ్ బొల్లం శారద, పాస్టర్లు పీ ఫిలిప్, జీ నర్సింగరావు, రవికుమార్, కాలేబు, దావీదు, పాల్‌రాజ్, బీఆర్ఎస్ నాయకులు పసుల ఏబేల్, రావెల రవి, రాకేశ్‌రెడ్డి, తిప్పారపు విజయ్, పానుగంటి ప్రవీణ్, కిష్టయ్య, సురేశ్, ఐలయ్య పాల్గొన్నారు.

సేవాభావం కలిగి ఉండాలి..

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

పాలకుర్తి రూరల్ : యేసు మార్గం అందరికీ అనుసరణీయమని, ప్రతిఒక్కరూ సేవాభావంతో ముందుకురావాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం అందించిన క్రిస్మస్ కానుకలను ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, డీపీవో రంగాచారితో కలిసి పేద క్రైస్తవులకు ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను ఆమె కట్ చేశారు.

వల్మిడి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు..

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని వల్మిడిలోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి అనుమాండ్ల ఝాన్సీరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వల్మిడి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం గూడూరు ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ, డాక్టర్ చుక్కా రామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను ఎంవీఐ గంట రవీందర్‌తో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ వెంకటేశం, ఎంపీడీవో వనపర్తి అశోక్‌కుమార్, సర్పంచ్ వీరమనేని యా కాంతారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, అడ్డూరి రవీందర్‌రావు, మాచర్ల పుల్లయ్య, కోడూరు మురళీధర్‌రెడ్డి, చక్రాల రఘు, గడ్డం యాకసోమయ్య, గుగ్గిళ్ల ఆదినారాయణ, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల, బొమ్మగాని భాస్కర్, జలగం కుమార్, చిలువేరు కృష్ణమూర్తి, గాదెపాక భాస్కర్, తరాల చంద్రబాబు, బైర్ భార్గవ్, కారుపోతుల శ్రీనివాస్, ఎం కొమురయ్య పాల్గొన్నారు.

తరిగొప్పలలో..

తరిగొప్పుల : మండలంలోని మరియపురంలో శనివారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని సెంట్రల్ స్కూల్‌లో పాఠశాల యాజమాన్యం చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన వారిని అభినందించారు.

వైభవంగా 'ముక్కోటి ఏకాదశి'

వైష్ణవాలయాల్లో భక్తుల మొక్కులు



పాలకుర్తిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

చిల్పూరు బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తుల క్యూ

జనగామ చౌరస్తా/లింగాలఘనపురం/పాలకుర్తి/జఫర్‌గఢ్/చిల్పూరు,డిసెంబర్ 23 : ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా జనగామ పట్టణంలోని బాణాపురం వేంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు మూలబావి సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులతో ఆలయాలు సందడిగా మారాయి. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనం స్వీకరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరో భద్రాద్రిగా పేరొందిన జీడికల్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్సవ మూర్తులను అర్చకులు మాఢవీధుల్లో ఊరేగించారు. స్వామివారికి భక్తులు మొక్కులు చెల్లించి కానుకలు సమర్పించారు. జనగామలోని జిల్లా కోర్టు జడ్జి రవీంద్రశర్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారి భార్గవాచార్యులు, మురళీకృష్ణమాచార్యులు, ఈవో శేషుభారతి పాల్గొన్నారు. మరోవైపు పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, వల్మిడిలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు జరిగాయి. భక్తులు స్వామివారలను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆలయ అర్చకుల నుంచి ఆశీర్వచనం తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. జఫర్‌గఢ్ మండలం కూనూరు శ్రీ రంగనాయకస్వామి ఆలయంలో భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. శ్రీ రంగనాయక స్వామి, ఆండాలు అమ్మవార్ల ప్రతిమలను గరత్మంతుడి వాహనంపై ఊరేగింపు నిర్వహించగా, భక్తులు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఆలయ ధర్మకర్త వకులాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిల్పూరు మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు జరిగాయి. ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఈవో లక్ష్మీప్రసన్న నేతృత్వంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని ఎస్సై బొల్లం వినయ్‌కుమార్,ఎక్సైజ్ ఎస్సై నరేశ్ తదితరులు దర్శించుకున్నారు.

లింగాలఘనపురం : జీడికల్‌లో ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న పూజారులు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా

సంపత్‌రెడ్డి స్ఫూర్తితో ముందుకెళ్తాం

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పల్లా

జనగామ చౌరస్తా, డిసెంబర్ 23 : దివంగత జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి స్ఫూర్తితో జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని జడ్పీ వైస్ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. అతిథులుగా జనగామ, పాలకుర్తి ఎమ్మెల్యేలు పల్లా, మామిడాల యశస్వినిరెడ్డి, అదనపు కలెక్టర్ పర్మార్ పింకేశ్ కుమార్ హాజరయ్యారు. ముందుగా దివంగత జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ సంపత్‌రెడ్డి మరణం తీరని లోటన్నారు. ఆయన అకాల మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు. సంపత్‌రెడ్డి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ సంపత్‌రెడ్డి లాంటి మంచి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే ప్రజాప్రతినిధులు, అధికారుల సర్వసభ్య సమావేశానికి తొలిసారిగా హాజరుకావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం సభ్యులందరి కోరిక మేరకు సర్వసభ్య సమావేశాన్ని జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధులగుట్టపై సొరంగాలు, గుహలు

పరిశీలించిన చరిత్రపరిశోధకుడు రత్నాకర్‌రెడ్డి

కొడవటూరు గుట్ట నుంచి కొన్నెగుట్టకు సొరంగ మార్గాన్ని పరిశీలిస్తున్న రత్నాకర్‌రెడ్డి

బచ్చన్నపేట, డిసెంబర్ 23 : జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్ధులగుట్ట ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధి పొందిందన్నారు. గుట్టపై సిద్ధులు తపస్సు చేసే వారని, అందుకే సిద్ధులగుట్ట అని పేరు వచ్చిందన్నారు. ఇప్పటికీ సిద్ధులు తపస్సు చేసిన గుహాలు, పడగరాళ్లను గుర్తించామని, జైన సన్యాసులు కూడా ఇక్కడ తపస్సు చేసేవారని తెలిపారు. అంతేకాకుండా ఆదిమానవులు తల దాచుకున్న ప్రదేశాలు ఎన్నో ఉన్నాయని చెప్పారు. గుట్ట దిగువన పెద్ద రాతి యుగం నాటి శ్మశాన వాటికలు, నివాస ప్రాంతాలను పరిశీలించినట్లు చెప్పారు. రాతి గొడ్డళ్లు, మట్టి పూసలను ఇక్కడ సేకరించామన్నారు. సిద్ధులగుట్టకు, పచ్చీసు గుట్టలకు ఒకటిన్నర కిలోమీటరు దూరంలో రాళ్ల తోట ఉందన్నారు. క్రీస్తుపూర్వం 2 వేల నుంచి వెయ్యి సంవత్సరాల మధ్యకాలంలో జీవించిన ఆది మానవులు ఈ రాళ్ల తోటను నిర్మించినట్లు చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లోనే అరుదైన ఈ రాళ్ల తోటలో వెయ్యికి పైగా ఉన్న పెద్ద పెద్ద శిలలను దారి పక్కన కందకం తీసి అందులో నెట్టి వేశారని తెలిపారు. పురావస్తుశాఖ ఈ ప్రాంతాన్ని సందర్శించి ఇక్కడి చరిత్రను మరింత వెలికి తీయాలని ఆయన కోరారు.

ఎర్రగొల్లపహాడ్‌లో బీటీ రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా

గ్రామాల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ రూరల్, డిసెంబర్ 23 : వచ్చే ఐదేళ్లలో ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఎర్రగొల్లపహాడ్‌కు బీఆర్ఎస్ పాలనలోనే బీటీ రోడ్డు పనులకు రూ.90లక్షలు మంజూరు కాగా, స్థానిక సర్పంచ్ వంగాల రేణుకాశంకర్ ఆధ్వర్యంలో శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ గ్రామాల్లో మట్టి రోడ్లు లేకుండా బీటీ రోడ్లుగా మారుస్తానని అన్నారు. ఎక్కడ సమస్యలున్నా తన దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ మేకల కళింగరాజు, నర్మెట ఎంపీపీ గోవర్ధన్, మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరిగౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

పాలకుర్తి, డిసెంబర్ 23 : మనస్తాపంతో ఒకరు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని విస్నూరులో జరిగింది. ఎస్సై తాళ్ల శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. విస్నూరుకు చెందిన జనగామ సోమయ్య(65) వ్యవసాయ కూలీ పనులతో పాటు కల్లు గీత వృత్తి చేస్తున్నాడు. భార్య పద్మ రెండేళ్ల క్రితమే అనారోగ్యంతో మృతి చెందింది. ఈ క్రమంలో మద్యానికి అలవాటుపడిన సోమయ్య శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రఘునాథపల్లి : వెల్దిలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న రైతులు

ఘనంగా రైతు దినోత్సవం

రఘునాథపల్లి,డిసెంబర్ 23 : జాతీయ రైతు దినోత్సవ వేడుకలను మండలంలోని వెల్దిలో సర్పంచ్ కొయ్యడ మల్లేశ్ నేతృత్వంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 70 మంది రైతులను సన్మానించారు. మల్లేశ్ మాట్లాడుతూ గ్రామాల్లో పాడి పంటలు అభివృద్ధి చెందినప్పుడే రైతులు అభివృద్ధి చెందుతారని తెలిపారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూనెముంతల యాకస్వామి, ఉప సర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్‌రెడ్డి, గోనె సుధాకర్‌రెడ్డి, ఆరెళ్ల మురళీ, దున్నపోతుల సత్తయ్య, పెద్దగోని యాదగిరి, పెంతల బుచ్చిరెడ్డి, నక్కల ఆశయ్య, మహాత్మా, నీలం రామాంజనేయులు, కొయ్యడ యాదగిరి, ప్రతాప్‌రెడ్డి, సత్తయ్య, లక్ష్మీనారాయణ, కొయ్యడ భిక్షపతి పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండలంలోని మాణిక్యపురంలో యూపీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు రైతు వంచ పాండు పొలం వద్దకు వెళ్లి కూలీలకు, రైతుకు రైతు దినోత్సవ వేడుక ప్రాధాన్యతను వివరించారు. ఉపాధ్యాయులు వెంకటరాజు, జయపాల్‌రెడ్డి, శ్రీనివాస్, రమేశ్, అజయ్ పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతలతో శోభాయాత్ర

లింగాలఘనపురం, డిసెంబర్ 23 : అయోధ్యలోని శ్రీరామమందిరంలో స్వామివారికి సమర్పించిన అక్షింతలతో శనివారం మండల కేంద్రంలో భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. అక్షింతలను స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో భద్రపరిచారు. వీటిని వచ్చే నెల 22న గ్రామస్తులకు అందించనున్నారు. శోభాయాత్రలో ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, నాయకులు గొరిగె సంపత్, కేమిడి వీరస్వామి(కేవీఆర్), కమ్మరి సత్యం, కడకంచి ఐలయ్య, సందుల యాకయ్య, లింగాల వెంకటేశ్, కేమిడి నాగరాజు, జుట్టు యాకేశ్, చెన్నూరి మల్లేశం, ఎడ్ల వసంత్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌ను భద్రాద్రి జోన్‌లో కలపాలి

జఫర్‌గఢ్, డిసెంబర్ 23 : జఫర్‌గఢ్ ప్రాంతాన్ని యాదాద్రి జోన్ నుంచి తొలగించి భద్రాద్రి జోన్‌లో కలపాలని స్వేరో స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మాదారపు విజయ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెనకబడిన జఫర్‌గఢ్ ప్రాంతాన్ని యాదాద్రి జోన్‌లో కలపడంతో ఈ ప్రాంత విద్యార్థులకు ఉద్యోగావకాశాల్లో అన్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రాజు, కుమార్, మహేశ్, అనిల్ పాల్గొన్నారు.

నాగిరెడ్డిపల్లిలో వికసిత్ గ్రామసభ

బచ్చన్నపేట, డిసెంబర్ 23 : మండలంలోని నాగిరెడ్డిపల్లిలో శనివారం వికసిత్ భారత సంకల్పయాత్రలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ తాతిరెడ్డి భవానీశశిధర్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్ శివశంకర్ పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, ఏఈవో విఘ్నేశ్వరి, సీసీ నర్సింహులు, కారోబార్ బాబుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'పల్లా'కు ఘన సన్మానం

నర్మెట, డిసెంబర్ 23 : శాసనసభ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించిన పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శనివారం నర్మెట ఎంపీపీ, ఎంపీటీసీలు మర్యాదపూర్వకంగా కలిశారు. పల్లాను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, బీఆర్ఎస్ నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, ఎంపీటీసీలు లింగాల లక్ష్మి, ఎర్పుల చైతన్య హెబ్నేజర్, బానోత్ లలితాసోమ్లానాయక్, ముక్కెర యాదమ్మారామస్వామి, కోఆప్షన్ సభ్యుడు గాదె జోజిరెడ్డి, కొర్ర రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల పొట్టగొట్టిన కాంగ్రెస్ సర్కారు

- **ఉపాధి కల్పించకుంటే ఆందోళన కొనసాగిస్తాం**
- **జిల్లావ్యాప్త బంద్‌లో ఆటో డ్రైవర్ల హెచ్చరిక**

జనగామ చౌరస్తా/స్టేషన్‌ఘన్‌పూర్/బచ్చన్న పేట/దేవరుప్పుల, డిసెంబర్ 23 : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో మా కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆటో డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాలకు నిరసనగా శనివారం జిల్లా వ్యాప్తంగా బంద్ నిర్వహించారు. జనగామలోని రైల్వే స్టేషన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆటోలతో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఆటో డ్రైవర్స్ యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జేరుపోతుల కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయంతో ఆటో డ్రైవర్లు, ఓలా, ఊబర్ క్యాబ్ డ్రైవర్లు ఆర్థికంగా చితికిపోయి పూటగడవని స్థితికి చేరారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా రవాణా రంగ కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు బాల్దె శ్రీశైలం, బూడిద ప్రశాంత్, ఉస్మాన్, కిషన్, ప్రసాద్, శ్రీనివాస్, మల్లయ్య, రాజు, సతీశ్, మహేశ్, లక్ష్మణ్, ఐలయ్య, రాజు, లింగమూర్తి, రవి, శ్రీనివాస్, సత్యనారాయణ, మల్లయ్య, రాంబాబు, రవి, అంజయ్య, రవి, జోజి, రవి, ఎల్లయ్య పాల్గొన్నారు. ఇదిలా ఉండగా